# Fundamental Rights

2017-18



Project Submitted by:

1) G. Vyshnavi
2) K. Neelima
3) K. Jhansi Lakshmi
4) K. Raja Sri
5) M. Akhila
6) N. Prasanna

## ప్రాథమిక హక్కులు :-

ప్రాముఖ్యత :- ప్రాథమిక హక్కులు, పౌరులకు తమ వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పరచుకొనుటకు, బాధ్యత గలిగిన పౌరులుగా హుందాగా జీవించుటకు, ప్రభుత్వపరంగా, చట్టరీత్యా ఇవ్వబడిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. ఇక్కడ ప్రభుత్వమనగా, భారతదేశంలో అధికారం గల అన్ని అంగాలు. వీటిలో భారత ప్రభుత్వం, పార్లమెంట్, భారతదేశంలోని రాష్ట్రాలు, రాష్ట్రాలలో గల, జిల్లా పరిషత్తులు, కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీలు వగైరా.

## ప్రాథమిక హక్కులు రకాలు

1. సమానత్వపు హక్కు
   14 నుండి 18 అధికరణాలు
2. స్వాతంత్ర్యపు హక్కు
   19 నుండి 22 అధికరణాలు
3. దోపిడిని నివారించే హక్కు
   23 నుండి 24 అధికరణాలు
4. మత స్వాతంత్ర్యపు హక్కు
   25 నుండి 28 అధికరణాలు
5. సాంస్కృతిక, విద్యా హక్కులు
   29, 30 అధికరణాలు
6. రాజ్యాంగ పరిహారపు హక్కు
   32 అధికరణం
7. ఆస్తి హక్కు - క్రితం ప్రాథమిక హక్కు
   ~~19~~. 31 అధికరణం

# 1. సమానత్వపు హక్కు

సమానత్వపు హక్కు, రాజ్యాంగం అధికరణాలు 14, 15, 16, 17, 18 ల ప్రకారం ప్రసాదించబడింది. ఈ హక్కు చాలా ప్రధానమైనది. స్వేచ్ఛా సమానత్వాలు ప్రసాదించే ఈ హక్కు క్రింది విషయాల గ్యారంటీనిస్తుంది.

1. చట్టం ముందు సమానత్వం : రాజ్యాంగ అధికరణ (ఆర్టికల్) 14 ప్రకారం, భారత భూభాగంలో ఉన్న వ్యక్తులందరూ సమానంగా, భారత చట్టాల ప్రకారం కాపాడబడవలెను అనగా ప్రభుత్వం 1. వ్యక్తుల పట్ల కుల, మత, వర్గ, వర్ణ, లింగ, పుట్టిన ప్రదేశాల ఆధారంగా ఏలాంటి వివక్ష చూపరాదు.

2. పౌర ప్రదేశాలలో సామాజిక సమానత్వం, సమాన ప్రవేశాలు: అధికరణ 15 ప్రకారం, పౌరులు పౌర ప్రదేశాలయిన, పార్కులు, మ్యూజియంలు, బావులు, స్నానఘాటలు, దేవాలయాలు మొదలగువాటిని ప్రవేశించుటకు సమాన హక్కులు కల్గి ఉన్నారు. ప్రభుత్వాలు పౌరుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదు. కానీ కొన్ని సందర్భాలలో ప్రభుత్వం స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించవచ్చు. అలాగే సామాజికంగా వెనుకబడిన వారికి ప్రత్యేక సదుపాయాలు, ప్రభుత్వాలు కలుగజేయవచ్చు.

3. పౌర ఉద్యోగాల విషయాలలో సమానత్వం : అధికరణ 16 ప్రకారం, ఉద్యోగాలు పొందుటకు, ప్రభుత్వాలు పౌరులందరికీ సమాన అవకాశాలు, హక్కులు కల్పించవలెను. ప్రభుత్వాలు పౌరులకు ఏలాంటి వివక్షలు చూపరాదు.

4. అంటరానితనము:- 17వ అధికరణ ప్రకారం అంటరానితనాన్ని నిషేధించారు. అంటరానితనాన్ని ఎవరైనా అవలంబిస్తే చట్టం ప్రకారం శిక్షార్హులు. అంటరానితనము నేర చట్టం. 1955, 1976 లో పౌరహక్కుల పరిరక్షణా చట్టం పేరు మార్పు పొందింది. అంటరానితనం నుండి ఉత్పన్నమగు ఏ అశక్తతనైనను అమలు జరుపుట శాసన రీత్యా శిక్షింపదగు అపరాధమగును. అంటరానితనాన్ని పాటించడం వివిధ శాసనాల క్రింద శిక్షింపదగిన అపరాధంగా పేర్కొంటున్నది.

5. బిరుదుల రద్దు:- అధికరణ 18 ప్రకారం, భారత పౌరు, ఎలాంటి బిరుదులు పొందరాదు. ఇతర దేశాల నుండి కూడా ఎలాంటి బిరుదులు పొందరాదు. ఉదాహరణకు బ్రిటిష్ ప్రభుత్వం, రాయ్ బహదూర్, ఖాన్ బహదూర్ లాంటి "ప్రభుత్వ లేక రాజ్యసంబంధ బిరుదులు", సైన్యాపరమైన బిరుదులు ప్రకటించేది. ఇలాంటివినిషేధం. కానీ విద్య, సంస్కృతి కళలు, శాస్త్రాలు మొదలగు వాటిని పొందినవారు. ~~వీటిని~~ తమ "గౌరవం" గా ~~పరిగణించవచ్చు~~. భారత రత్న, పద్మ విభూషణాలు. పరిగణించవచ్చుగాని బిరుదులుగా పరిగణించరాదు. 1955, 15 డిసెంబర్ న సుప్రీంకోర్టు, ఇలాంటి బిరుదుల విలువలను నిలుపుదల చేసింది. భారతదేశంలో పౌరులు కాని వారికి ఎలాంటి బిరుదులు ఇవ్వరాదు చెబుతుంది బాలాజీ రాఘవన్ Vs. యూనియన్ ఆఫ్ ఇండియా (AIR 1996 SC770) కేసులో కోర్టు భారతరత్న, పద్మ విభూషణ్, పద్మశ్రీ వంటి బిరుదులు జాతీయ బిరుదులుగా వ్యవహరించబడతాయి.

## స్వాతంత్ర్యపు హక్కు:

భారత రాజ్యాంగము, తన అధికరణాలు 19, 20, 21, 22 ల ద్వారా స్వాతంత్ర్యపు హక్కును ఇస్తున్నది. ఇది వైయక్తిక హక్కు. ప్రతి పౌరుడూ ఈ హక్కును కల్గిఉండడం, రాజ్యాంగ రచనకర్తల అసలు అభిలాష. అధికరణం 19. క్రింది ఆరు స్వేచ్ఛలను పౌరులకు ఇస్తున్నది.

1. వాక్ - స్వాతంత్ర్యపు హక్కు. భావవ్యక్తీకరణ స్వాతంత్ర్యం.
2. సమావేశాలకు స్వేచ్ఛ ఈ సమావేశాలు శాంతియుతంగా, ఆయుధాలు కలిగి ఉండరాదు. దేశం, ప్రజా శ్రేయస్సులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు వీటి అనుమతులు నియంత్రించవచ్చు.
3. సంస్థలు, సొసైటీలు స్థాపించే హక్కు. దేశ. ప్రజా శ్రేయస్సుల దృష్ట్యా ప్రభుత్వం వీటిని నియంత్రించవచ్చు.
4. భారత పౌరుడు, భారతదేశం అంతర్భాగంలో ఏ ప్రాంతంలోనైనా పర్యటించవచ్చు. కాని అంటు రోగం గల సమూహాలని అరికట్టాలి.
5. షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల సంరక్షణ దృష్ట్యా నియంత్రణలు.
6. భారతదేశంలోని ఏప్రాంతంలోనైనా పౌరులు, వ్యాపారాలు, వర్తకాలు, ఉద్యోగాలు చేపట్టవచ్చును.

- వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యం కొరకు 20 వ అధికరణం ఉద్దేశింపబడింది.
- 21 ప్రకారం ఏ పౌరుడూ తన స్వేచ్ఛను, జీవితాన్ని కోల్పోయే హక్కు కలిగిలేడు.
- 22 వ అధికరణం నిర్బంధ నివారణ చట్టం ఏ వ్యక్తిని కూడా కారణం లేకుండా నిర్బంధంలోకి తీసుకొనరాదు.

3. దోపిడిని నివారించే హక్కు

The right against exploitation, అధికరణాలు 23, 24ల ప్రకారం, కట్టు బానిసత్వం, బాలకార్మిక విధానాలు నిషేధం. 14 సంవత్సరాలకు లోబడి గల బాలబాలికలకు అపాయకరమైన పనులు (కర్మాగారాలలో, గనులలో) చేయించుట నిషేధం. బాల కార్మిక విధానం, రాజ్యాంగ ఊపిరికే విఘాతం లాంటిది. కట్టు బానిసత్వం, విధానంలో భూస్వాములు లేదా పెత్తందార్లు, మానవ హక్కులకు విఘాతాలు కలుగజేసేవారు. మానవులకు కట్టుబానిసలుగా ఉంచుకుని, తరతరాల స్వాతంత్ర్యాన్ని హరించివేసేవారు. ఈ దురాగతాన్ని మాన్పించడానికి ఈ హక్కు కల్పించబడింది. మానవులకు 'బానిస వర్తకాలు', 'వ్యభిచారం' లాంటి అశ్లీల వృత్తులయందు బలవంతంగా ప్రవేశించేలా చేయువారికి చట్టప్రకారం కఠిన శిక్షలున్నాయి. కానీ కొన్ని అత్యవసర సమయాలలో ప్రభుత్వాలు, జీతభత్యాలు లేని ఉద్యోగాలు తప్పనిసరి సైనిక భర్తీలను చేపట్టుట, లాంటి వాటిని ప్రత్యేక పరిస్థితులలో అనుమతించవచ్చు.

4. మత స్వాతంత్ర్యపు హక్కు:-

భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును అధికరణాలు 25, 26, 27, 28 ల ప్రకారం ఇవ్వబడింది. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్దేశించబడింది. భారత రాజ్యాంగం ప్రకారం, భారతదేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యత ప్రాధాన్యతను కల్గి లేదు. ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పించబడ్డాడు. పౌరులు తమ మతాల గూర్చి ఉపన్యసించవచ్చు.

- 25 వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు.

- 26 వ అధికరణ ప్రకారం మత అభివృద్ధికి అవసరమైన ధార్మిక సంస్థలను స్థాపించుకోవచ్చు.

- 27 వ అధికరణ ఏ వ్యక్తి పై ఏ విధమైన పన్నులు విధించరాదు.

- 28 వ అధికరణ ప్రకారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలలో మత ప్రబోధం చేయరాదు

5. సాంస్కృతిక, విద్యా హక్కులు :- భారతదేశం, అనేక మతాలకు, భాషలకు, సంస్కృతులకు నిలయం. రాజ్యాంగం వీరికి కొన్ని ప్రత్యేక హక్కులను ఇస్తుంది. అధికరణ 29, 30 ల ప్రకారం మైనారిటీలకు కొన్ని హక్కులు ఇవ్వబడినవి. ఏ మైనారిటీలకు చెందినవాడైననూ, ప్రభుత్వం వీరికి, ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందిన సంస్థలలో ప్రవేశానికి నిషేధించరాదు. మైనారిటీలు, అనగా మతం, భాష, సాంస్కృతిక పరమైన మైనారిటీలు, తమ మతాన్ని భాషలను, సంస్కృతిని రక్షించుకొనుటకు మైనారిటీ సంస్థలు స్థాపించుకొనవచ్చు. ఈ సంస్థలలో దుర్వినియోగాలు జరుగుతున్న సమయాన ప్రభుత్వాలు తమ ప్రమేయాలు కలుగజేసుకోవచ్చును.

- 29 వ అధికరణ భారతదేశంలోని ప్రతి పౌరుడు తమ స్వీయ భాషను, లిపిని, సంస్కృతిని సంరక్షించుకోవచ్చు.

- 30 వ అధికరణ దేశంలోని ఏ ప్రాంతం వారైనా తమ భాష, లిపి, సంస్కృతిని సంరక్షించుకోవడానికి అవసరమైన విద్యా సంస్థలను స్థాపించి నిర్వహించుకొనవచ్చు.

6. రాజ్యాంగ పరిహారపు హక్కు :-

32 వ అధికరణ రాజ్యాంగ పరిహారపు హక్కు. ప్రాథమిక హక్కులకు ఏమాత్రమైనా భంగం కలిగితే, రాజ్యాంగ పరిహారపు హక్కును కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ఉదాహరణకు, పౌరుడు జైలు శిక్షను పొందితే, ఆ వ్యక్తి, న్యాయస్థానాలను ఆశ్రయించి, ఇది శాసనచట్టాలనుసారంగా ఉన్నదా లేదా అని ప్రశ్నించే హక్కును కలిగి ఉన్నాడు. ఒకవేళ, న్యాయస్థానం నుండి జవాబు కాదు అని వస్తే, ఆ వ్యక్తికి తక్షణమే విడుదలచేయవలసి వస్తుంది. పౌరుల హక్కును వాటి సంరక్షణలను గూర్చి న్యాయస్థానాలను అడిగే విధానాలు కొన్ని ఉన్నాయి. హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారంటో, సెర్షియోరారి.

7. ఆస్తి హక్కు - క్రిత ప్రాథమిక హక్కు :-

19, 31 వరకు గల అధికరణాలలో ఆస్తిహక్కును పౌరుల ప్రాథమిక హక్కుగా పరిగణించబడింది. 19 ఆర్టికల్ పౌరులందరికీ, ఆస్తులను సంపాదించడం, ఉంచుకొనడం వంటి హక్కులు కల్గచేసారు. 31 పౌరులెవ్వరూ తమ ఆస్తి హక్కును ప్రభుత్వాల ద్వారా కోల్పో-కూడదు. భారత రాజ్యాంగ 44 వ సవరణ ద్వారా 1978 లో ఈ ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుండి తొలగించింది. ఓ కొత్త ఆర్టికల్ 300-A సృష్టించబడింది. ఈ ఆర్టికల్ ప్రకారం "చట్టం ప్రకారం పౌరుడు పొందిన ఆస్తిని, భంగం కల్గించరాదు". ఆస్తి హక్కు రాజ్యాంగపరమైన హక్కుగా పరిగణించబడుతున్నను, ప్రాథమిక హక్కు హోదాను కోల్పోయింది.